# ఇంటింటా ప్రచారం నిర్వహించాలి

- 'చల్లా' గెలుపే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని వివరించాలి
- సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులు

పరకాల, అక్టోబర్ 31: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం యూత్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించాలని 19వ వార్డు యూత్ అధ్యక్షుడు బొట్ల నరేశ్ పేర్కొన్నారు. వార్డు పరిధిలో బీఆర్ఎస్ యూత్ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాలలో ఎమ్మెల్యే చల్లా గెలుపు అభివృద్ధికి మలుపు అని, చల్లా గెలుపు కోసం ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయి ప్రచారం నిర్వహించాలన్నారు. కార్యక్రమయంలో యూత్ నాయకులు ఏకు కార్తీక్, ఏకు కృష్ణ, మేకల దేవేందర, మంద శ్యామ్, బండి శ్రావణి, సోషల్ మీడియా ఇన్‌చార్జి సురేశ్, బస్కుల విజయ్, సదానందం, మహేశ్, జితేందర్, దిలీప్ పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే చల్లాను గెలిపించుకుందాం..**

నడికూడ : మండలంలోని వరికోల్, పులిగిల్ల, రాయపర్తి గ్రామాల్లో బీఆర్ఎస్ యూత్ కమిటీ సమావేశాలను ఆయా గ్రామాల యూత్ అధ్యక్షులు ఇనుగాల వంశీ, కోడెపాక నరేశ్, తిప్పర్తి ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, యూత్ నాయకులు మాట్లాడుతూ చల్లా ట్రస్టు ద్వారా యువతకు ఉచితంగా కోచింగ్ అందజేసిన ఘనత ఎమ్మెల్యే చల్లాకే దక్కుతుందని తెలిపారు. ధర్మారెడ్డిని మూడోసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ బొల్లె భిక్షపతి, సర్పంచ్ సాధు నిర్మలాసమ్మిరెడ్డి, పాలకుర్తి సదానందం, రావుల సరితారాజిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పోచంపల్లి రఘుపతి, తిప్పర్తి ప్రశాంత్, యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్, కార్యదర్శి సురాబు శ్రీకాంత్, దురిశెట్టి వెంకటేశ్, రామంచ నరేశ్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూరు : నీరుకుళ్లలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి జై కొడుతున్న యూత్ సభ్యులు

**ధర్మన్న గెలుపులో యువత ముందుండాలి..**

గీసుగొండ : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గెలుపులో యువత ముందుండాలని మండలయూత్ అధ్యక్షుడు శిరిశే శ్రీకాంత్ కోరారు. మండలంలోని మచ్చాపురం, రాంపురం, మనుగొండ, ఆరెపల్లి, చంద్రయ్యపల్లి గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ యూత్ కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ధర్మారెడ్డి గెలుపు కోసం బూత్ కమిటీ నాయకులు, యువత పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు బోడకుంట్ల ప్రకాశ్, గాజర్ల గోపి, రమ, జ్యోతి, తిరుపతి, నాయకులు రడం భరత్, కోటి, ప్రమోద్, రాజు, అజార్, రాజేందర్, చల్లా రాజుకుమార్, అన్వేష్, ప్రభాకర్, చంటి, నాగరాజు, అభిషేక్, ప్రసాద్ పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే చల్లాకు భారీ మెజార్టీ ఖాయం**

దామెర : మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ముదిగొండ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డివైపే ప్రజలు ఉన్నారని చెప్పారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, మండపార్టీ అధ్యక్షులు రామకృష్ణ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంపత్, రమేశ్, బనగాని రాజు, వడ్డేపల్లి కుమార్, ఎడ్ల గోపాల్, కొత్త భాస్కర్, చెక్క సుధాకర్, కునాటి సునీల్‌రెడ్డి, సాగర్, చంద్రయ్య చిన్న రాజు, పాండవుల భిక్షపతి, కిన్నెర రమేశ్, గణేశ్, బత్తిని రాజు, వేల్పుల ప్రసాద్ పాల్గొన్నారు.

**గెలుపే లక్ష్యంగా పని చేయాలి**

ఆత్మకూరు : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం మధుకర్ అన్నారు. మంగళవారం నీరుకుళ్ల గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ యూత్ కార్యకర్తల సమావేశంలో మధుకర్ మాట్లాడారు. సర్పంచ్ అర్షం బలరామ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మానగాని సాంబమూర్తి, మండల యూత్ బాధ్యులు మందపల్లి మధుకర్, సతీశ్, అభిషేక్, సోషల్ మీడియా కన్వీనర్ కాకాని శ్రీధర్, వంగేటి వేణు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

**చల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలి**

ఖిలావరంగల్ : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు అన్నారు. మంగళవారం బొల్లికుంటలో నిర్వహించిన బూత్ కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొల్లికుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీపీ రవీందర్, పక్కన ఏసీపీ కిశోర్‌కుమార్

## ప్రజలు ప్రలోభాలకు లొంగవద్దు : డీసీపీ

నడికూడ, అక్టోబర్ 31 : ప్రజలు నాయకుల ప్రలోభాలకు లొంగిపోకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీసీపీ పులిగిల్ల రవీందర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో పరకాల సీఐ జూపల్లి వెంకటరత్నం ఆధ్వర్యంలో జరిగిన ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమానికి డీసీపీ పులిగిల్ల రవీందర్, ఏసీపీ కిశోర్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. డబ్బులకు, మద్యానికి లొంగి ఓటును దుర్వినియోగం చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై శివకృష్ణ, సర్పంచ్ ఊర రవీందర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, వైస్ ఎంపీపీ కుమారస్వామి, రైతు బంధు సమితి జిల్లా సమన్వయ సభ్యుడు బొల్లె భిక్షపతి, బీసీసెల్ అధ్యక్షుడు అశోక్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 'చలివాగు కాల్వ గండిని పూడ్చివేస్తాం'

శాయంపేట, అక్టోబర్ 31 : చలివాగు ప్రధాన కాల్వకు పడిన గండిని వెంటనే పూడ్చివేసేందుకు చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ శాఖ ఈఈ వెంకటేశ్వర్‌రావు రైతులకు చెప్పారు. మండలంలోని జోగంపల్లి శివారులోని చలివాగు మెయిన్ కెనాల్ కాల్వకు కొప్పుల సమీపంలోని బ్రిడ్జి వద్ద రెండు రోజుల క్రితం భారీ గండి పడింది. దీంతో కాల్వ నీటిని నిలిపివేశారు. గండి పూడ్చివేతకు కొప్పుల సర్పంచ్ గోలి మాధురిమహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్‌లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. ఎమ్మెల్యే గండ్ర చలివాగు ఆధునీకరణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. గండిని పూడ్చి దిగువకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఈఈ వెంకటేశ్వర్‌రావు కాల్వ గండిని మంగళవారం పరిశీలించి బుధవారం ఇసుక బస్తాలు అడ్డుగా వేసి గండిని పూడుస్తామని తెలిపారు. వీరి వెంట ఐబీ డీఈ గిరిధర్, ఏఈ అమృత్, వార్డు సభ్యుడు గుర్రం సుధాకర్, రైతులున్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

ఆత్మకూరు, అక్టోబర్ 31 : పార్టీలో కష్టపడి అకాలంగా మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. అగ్రంపహాడ్ గ్రామంలో వివిధ కారణాలతో గోనెల నర్సమ్మ, మేడిపల్లి ఐలమ్మ, మాదాసి రాజు, బొల్లం రాజు వివిధ కారణాలతో మృతి చెందారు. మంగళవారం కార్యకర్తల కుటుంబాలను ఎమ్మెల్యే ధర్మారెడ్డి పరామర్శించారు. అండగా ఉంటానని మృతుల కుటుంబాలకు భరోసా కల్పించారు. సర్పంచ్ మాదాసి అన్నపూర్ణారాజు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, ఏ రవీందర్ పాల్గొన్నారు.

**దామెర మండలంలో..**

దామెర : మండలంలోని ల్యాదెళ్ల, పులుకుర్తి, ముస్త్యాలపల్లి గ్రామాల్లో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన వార్డు సభ్యురాలు హింగె రమాదేవి, తాళ్లపల్లి సాంబయ్య, పెంచాల శ్రీనివాసులు, తోట ఉప్పలయ్య, బండారి మల్లమ్మ, బీమసేన కట్టయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం పరామర్శించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కాగితాల శంకర్, సర్పంచులు కుక్క శ్రావణ్యాఅనిల్, గోవిందు అశోక్, వడ్డెపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మెంతుల రాజు, నాయకులు ఎడ్ల గోపాల్, హింగె శ్రీనివాస్, సిలివేరు రాజు, మాజీ ఎంపీటీసీలు కన్నెబోయిన రమేశ్, జానపట్ల సుమలత పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ గ్రామ సభలు

దామెర, అక్టోబర్ 31: మండలంలోని దమ్మన్నపేట, వెంకటాపురం గ్రామాల్లో ఈజీఎస్ సామాజిక తనిఖీ గ్రామ సభలు మంగళవారం జరిగాయి. సామాజిక తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన విషయాలను ఎస్సార్పీలు గ్రామ సభలో చదివి వినిపించారు. సమావేశాల్లో సర్పంచులు పుల్యాల రాణీరఘుపతిరెడ్డి, పున్నం రజితాసంపత్ పాల్గొన్నారు.

## 'ఓటును అమ్ముకోవద్దు'

శాయంపేట, అక్టోబర్ 31 : 'ఓటును అమ్మబోకు బానిసగా మారబోకు' కరపత్రాలతో మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో బీఎస్ఎస్, డీవైఎఫ్ఐ, ఏబీఎస్ఎఫ్ నేతలు మంగళవారం చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్, డీవైఎఫ్ఐ జిల్లా సహ కార్యదర్శి సురేశ్, ఏబీఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కరెన్సీ నోటు, మద్యం బాటిళ్లకు, బిర్యానీ ప్యాకెట్లకు అమ్ముకోవద్దన్నారు. నికార్సైన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు.

# కేసీఆర్ సీఎం కావడం ఖాయం

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- బీఆర్ఎస్‌లో బుడిగజంగాల చేరిక



పార్టీలో చేరిన బుడిగజంగాలతో ఎమ్మెల్యే గండ్ర

శాయంపేట, అక్టోబర్ 31 : వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శాయంపేట గ్రామానికి చెందిన ఇరవై మంది బుడిగ జంగాల కులస్తులు తూర్పాటి రాజయ్య, సునీత, సదయ్య, లక్ష్మి, పెద్దరాజయ్య, రాజమ్మ, శంకర్, భాగ్యమ్మ, గోవిందు, సరోజన, ఉప్పలయ్య, ఎల్లమ్మ, తూర్పాటి రాజకుమార్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో మంగళవారం చేరారు. వారికి ఎమ్మెల్యే గండ్ర గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని గెలుపు తథ్యమన్నారు. సీఎం కేసీఆర్ చెప్పిన హామీలతోపాటు చెప్పని ఎన్నో పథకాలను అమలు చేసి పేద వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. కొత్త మ్యానిఫెస్టో అమలు జరగాలంటే బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, గ్రామ అధ్యక్షుడు రాజేందర్, శంకరాచారి, కోల మచ్చయ్య పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ సిక్తాపట్నాయక్



పీవోలకు సూచనలిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

దామెర, డిసెంబర్ 31 : మండలంలోని ఓగులాపురం డిస్నీల్యాండ్ స్కూల్‌లో జరుగుతున్న పీవో, ఏపీవోల నియోజకవర్గ శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సిక్తాపట్నాయక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు జరుగుతున్న శిక్షణను పరిశీంచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన చర్యలను పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీవో శ్రీనివాస్, డీఈవో అబ్దుల్‌హై, దామెర. పరకాల, తహసీల్దార్లు జ్యోతి వరలక్ష్మీదేవి, జగన్మోహన్‌రెడ్డి, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



బూత్ స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న సోదా రామకృష్ణ

## రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**బీఆర్ఎస్ పట్టణ సమన్వయ కమిటీ సభ్యుడు సోదా రామకృష్ణ**

పరకాల, అక్టోబర్ 31: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ పట్టణ సమన్వయ కమిటీ సభ్యుడు సోదా రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని 38, 41, 44, 45బూత్‌లలో మంగళవారం నిర్వహించిన బూత్ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజందరికీ సంక్షేమ పథకాలు అందాయని, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పరకాల అన్ని విధాలుగా అభివృద్ధి సాధించిందన్నారు. చల్లా గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు మడికొండ శ్రీను, మున్సిపల్ వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రమణారెడ్డి, నిప్పాని సత్యనారాయణ, పావుశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గోపి, బీఆర్ఎస్ నాయకులు మేరుగు శ్రీశైలం, జాఫర్ రిజ్వీ, బండారి సుగుణాకర్, దుంపేటి నాగరాజు, నక్క చిరంజీవి, పోరండ్ల సత్యనారాయణ, రాచర్ల అశోక్, బాసాని దయాకర్, నల్లెల్ల అనిల్, చందుటప్ల నర్సింహారెడ్డి, చట్ల వెంకన్న, ఉడుత సుమన్, బండి నరేశ్, బొచ్చు శ్రీను, రాయబారపు అనిల్, అల్తఫ్ పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా క్లీనిక్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి సాంబశివరావు**

శాయంపేట, అక్టోబర్ 31 : ఆరోగ్య మహిళా క్లీనిక్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు సూచించారు. శాయంపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళ క్లీనిక్‌ను తనిఖీ చేశారు. ఇందుకు సంబంధించిన రికార్డులను పరిశీలిచాంచారు. ఓపీకి వచ్చిన మహిళలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లీనిక్‌కు కనీసం యాభై మంది మహిళలు ఓపీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అనీత, హెల్త్ అసిస్టెంట్ చలపతి, వైద్య సిబ్బంది ఉన్నారు.